# బడి పిలుస్తోంది - 2

పల్లవి : పిలుస్తోంది పిలుస్తోంది
మన బడి నిన్ను నన్ను పిలుస్తోంది ..**పిలుస్తోంది..**

చరణం: ఉచిత విద్య కాణాచి
నాణ్య విద్య నిలయము ..ఉచిత..
ప్రతి క్లాసుకి తరగతి గది
ప్రతి విషయపు టీచరు ..ప్రతి క్లాసు..
మన బడిలో మన బడిలో మన బడిలోనే ..2.. ..**పిలుస్తోంది..**

చరణం: ప్రయోగాల పద్ధతులు
ప్రాజెక్టుల పని అమలు ..ప్రయోగాల.
వేల పుస్తకాలు గల
అతి పెద్ద గ్రంథాలయం ..వేల..
మన బడిలో మన బడిలో మన బడిలోనే ..2.. ..**పిలుస్తోంది..**

చరణం: ఉచిత పుస్తకాలు మరియు
ఉచిత యూనిఫాములు ..ఉచిత..
ఉపకార వేతనాలు
ఉచిత బస్సు పాసులు ..ఉపకార..
మన బడిలో మన బడిలో మన బడిలోనే ..2.. ..**పిలుస్తోంది..**

చరణం: ఉచిత మధ్యాహ్నపు
భోజన సదుపాయం ..ఉచిత..
ఆట పాటల తోటి
సహ పాఠ్య కార్యక్రమం ..ఆట..
మన బడిలో మన బడిలో మన బడిలోనే ..2.. ..**పిలుస్తోంది..**

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com

చరణం: నాణ్యమైన భోదన ఉన్న

గవర్నమెంటు పాఠశాల ..మంచి..

వసతులన్ని మెండుగా

నిండి ఉన్న పాఠశాల ..వసతు..

మన బడియే మన బడియే మన బడియేలే ..2.. **..పిలుస్తోంది..**

చరణం: తల్లులార తండ్రులార

మీ పిల్లలనందరిని ..తల్లులార..

ప్రభుత్వ పాఠశాలల్లో

చేర్పించండి ..ప్రభుత్వ..

పిల్లలార పిన్నలార – మీరంతా రారండి

ప్రభుత్వ పాఠశాలల్లో – చేరండి చేర్పించండి ..పిల్లలార..

పల్లవి : పిలుస్తోంది పిలుస్తోంది

మన బడి నిన్ను నన్ను పిలుస్తోంది **..పిలుస్తోంది..**

**రచన**

**వి.నాగమూర్తి**

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com